RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 03 సంచిక : 120

బుధవారం 06 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# నీటి సరఫరాకు జిల్లాకు రూ.కోటి

## సీఎస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

నీటి సరఫరా కోసం జిల్లా కలెక్టర్లకు రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నీటి కొరత ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా అందించాలని, బోర్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్షించారు. 'ప్రభుత్వం అందించే పౌర సేవల్లో కృత్రిమ మేధ వినియోగం మరింత పెంచాలి. దీన్ని సమర్థంగా వినియోగించేందుకు వీలుగా నిపుణులతో సలహా మండలిని ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో డ్రోన్ల వాడకం పెంచేలా వర్క్‌షాప్ నిర్వహించాలి. మధ్యప్రదేశ్‌లో మైనింగ్ కార్యకలాపాలను డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్న తీరును అధ్యయనం చేసి, మన రాష్ట్రంలోనూ అమలుచేసే అంశాన్ని పరిశీలించాలి' అని సీఎం సూచించారు. రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సులభతరం చేసేలా వాహన డీలర్లను అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తించే విధానానికి సీఎం ఆమోదం తెలిపారు.

**మార్కెట్‌ను విశ్లేషిస్తూ, రైతులకు మార్గదర్శనం** : ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించేందుకు నిరంతరం వినూత్న ఆలోచనలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. 'పంటలకు ధర విషయంలో రైతులకు ఇబ్బందుల్లేకుండా ఎప్పటికప్పుడు మార్కెట్‌ను విశ్లేషించి తగిన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించేలా సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. కార్యదర్శి స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, హెచ్‌వోడీలు 6, కలెక్టర్లు 8 రోజుల పాటు పర్యటించి ప్రజలతో మమేకం కావాలి. అత్యవసర సేవలు మినహా ప్రభుత్వ విభాగాలు అందించే మిగిలిన సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే సాగాలి' అని సీఎం సూచించారు. సముద్రంలో వేట నిషేధ కాలం ముగిశాక అవేర్ డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా దొరికే ప్రాంతాలపై మత్స్యకారులకు సమాచారం అందించాలని నిర్దేశించారు. ఈ సమీక్షలో మంత్రి పార్థసారథి, సీఎస్ సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## మరో మూడేళ్లు విద్యార్థులకు రాగిజావ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో శ్రీసత్యసాయి సేవా ట్రస్టు సహకారంతో ప్రస్తుతం అందిస్తున్న రాగిజావ పంపిణీని మరో మూడేళ్లు కొనసాగించేందుకు విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేశ్ సమక్షంలో ట్రస్టుతో 2026-29 కాలానికి ఈ ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం జోనల్ వారీగా మధ్యాహ్న భోజనం మెనూలను అమలు చేస్తుండగా.. రాగిజావను వారానికి మూడు రోజులు అందిస్తున్నారు. ఒప్పందం ప్రకారం.. ఈ జావకు కావాల్సిన రాగిపిండి, బెల్లంపొడిని శ్రీసత్యసాయి ట్రస్టు ఉచితంగా అందిస్తుంది. ఇందుకు మూడేళ్లలో రూ.80 కోట్ల వరకు వెచ్చించనున్నారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ▶మిగతా 2లో

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

**దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి**
**హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి**
**మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని ▶మిగతా 2లో

## గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వ సాయం కోరాలని యోచిస్తున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో కలిసి నిధులివ్వాలని విజ్ఞప్తి చేయనున్నారని ఆయన వివరించారు. పుష్కరాలకు ఏర్పాట్లపై పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి కొవ్వూరు, రాజమహేంద్రవరం గ్రామీణ, మండపేట, రాజానగరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వర రావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వేగుళ్ల జోగేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణలతో మంత్రి నారాయణ సచివాలయంలో సోమవారం సమావేశమయ్యారు. ▶మిగతా 2లో

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షణీయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. 2026 జూన్ 1వ తేదీ నుంచి విశాఖ కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. వాల్తేరు డివిజన్ ▶మిగతా 2లో

## మే 9న బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది.

బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు నేడు అందజేయనున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేవరకు మమత ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు.

**ఏళ్ల తర్వాత తెరుచుకున్న ఆలయం..**

బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పాలనాపరమైన ▶మిగతా 2లో

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..




- చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు
- విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల
- ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- 2026 జూన్ 1 నుంచి అధికారికంగాజోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ రైల్వే శాఖ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన చారిత్రాత్మక క్షణమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర విజ్ఞప్తిని మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2026 జూన్ 1వ తేదీ నుంచి విశాఖ కేంద్రంగా జోన్ కార్యకలాపాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ▶మిగతా 2లో

## ఎన్నికల్లో అనూహ్య విజయం.. గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన విజయ్..



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

విజయ్ టీవీకే పార్టీ తమిళనాడులో అనూహ్య విజయం సాధించి నప్పటికీ.. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించడానికి విజయ్ గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రెండు వారాల్లో మెజారిటీ నిరూపించుకుంటామని గవర్నర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటుచేయా లంటే.. ఆ పార్టీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు కావాల్సిఉంది. దీంతో ఏ కూటమి నుంచి మద్దతు కూడగట్టాలనే విషయంపై పార్టీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి కాంగ్రెస్, పీఎంకే సుముఖంగా ఉన్నాయని.. ఇందుకోసం ఇరు పార్టీలు చెరో రెండు మంత్రి పదవులను కోరుతున్నాయని సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విజయ్‌తో సోమవారం ఫోన్‌లో మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో అంతర్గత సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే టీవీకే ఎవరి సాయం తీసుకుంటుందనే విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశముంది. కాగా.. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులను కలవడానికి విజయ్ ఉదయం 10గంటలకు టీవీకే కార్యాలయానికి బయలుదేరనున్నారని టీవీకే వర్గాలు తెలిపాయి.

## నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు

**బెంగాల్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించిన మమతా బెనర్జీ**
**100 స్థానాలను అక్రమంగా దక్కించుకున్నారని ఆరోపణ**



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, మే 05)**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పూర్తిగా తిరస్కరించారు. తాను సీఎం పదవికి రాజీనామా ▶మిగతా 2లో

## సురక్షిత భారతావనే భాజపా లక్ష్యం: పీవీఎన్ మాధవ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 05)**

సురక్షిత భారతావనే లక్ష్యంగా భాజపా ముందుకెళ్తోందని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో భాజపా విజయాన్ని



పురస్కరించుకుని సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాధవ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు పశ్చిమ బెంగాల్ రాజమార్గంగా ▶మిగతా 2లో

## కిషోరి వికాసం పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 5)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో కిషోరి వికాసం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సుజాత మాట్లాడుతూ మే ఒకటో తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు గ్రామస్థాయి మండల స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. 15 నుండి 20 సంవత్సరాల మధ్య బాలురకు యువ, బాలికలకు సఖి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పరిశుభ్రత, ఆరోగ్యం, సమాజం పట్ల అవగాహన, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుశీల, డిప్యూటీ ఎంపీడీవో సతీష్, ఎస్సై సత్యనారాయణ, ఎంఈఓ2 సుబ్బరామయ్య, ఏపీఎం శ్రీనివాసులు, వైద్య అధికారులు రవి కిరణ్, మల్లికార్జునరావు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల కుటుంబాన్ని పరామర్శించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

హైదరాబాద్ నందు మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరాఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు చిత్రపటానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వారి నివాసంలో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. ఒంగోలు వచ్చిన ఆయన కలెక్టరేట్ వద్ద ప్రభుత్వం 12వ పిఆర్సిని తక్షణమే అమలు చేయాలని కోరుతూ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు జీతభత్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి పై పెట్టిన శ్రద్ధ ప్రభుత్వ ఉద్యోగులపై ఉంచి తక్షణమే పిఆర్సిపి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు ప్రజల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో ఈ మార్పు స్పష్టంగా కనబడుతుందని అన్నారు. అనంతరం ఇన్చార్జి డిఆర్ఓకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## మే 9న బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం

ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

## నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు

చేయబోనని, తాము ఓడిపోలేదని అన్నారు. ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇది "ప్రజాస్వామ్య హత్య" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాము ఈ ఫలితాలను చట్టబద్ధమైన ఓటమిగా అంగీకరించబోమని స్పష్టం చేశారు.కోల్‌కతాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో బీజేపీ దాదాపు 100 స్థానాలను అక్రమంగా దొంగిలించిందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర బలగాలు పక్షపాతంగా వ్యవహరించాయని, దాదాపు 90 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగించారని విమర్శించారు. తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లోనూ ఓటమి పాలైనప్పటికీ, తాను రాజీనామా చేయబోనని మమత స్పష్టం చేశారు. తన రాజకీయ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై నిజ నిర్ధారణకు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో తన కారును అడ్డుకుని, తనపై భౌతిక దాడికి యత్నించారని ఆమె ఆరోపించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు గూండాల్లా వ్యవహరించాయని మండిపడ్డారు.

ఈ క్లిష్ట సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ వంటి 'ఇండియా' కూటమి నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారని మమత వెల్లడించారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోగా, టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల రోజును బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక 'చీకటి రోజు'గా ఆమె అభివర్ణించారు.

## సురక్షిత భారతావనే భాజపా లక్ష్యం: పీవీఎన్ మాధవ్

మారిందన్నారు. దీన్ని నియంత్రించాల్సిన సీఎం మమతాబెనర్జీ వాటిని పెంచి పోషించారని ఆరోపించారు. హిందువులపై దాడులు చేయిస్తూ రౌడీయిజంతో పాలన సాగించారని మండిపడ్డారు. అక్కడి ప్రజలు ముక్తకంఠంతో దీన్ని ఖండించడంతోపాటు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా నేతృత్వంలో భాజపాకు భారీ ఆధిక్యం లభించిందన్నారు.

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు.తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయం

పుష్కరాలకు భారీ సంఖ్యలో హాజరయ్యే భక్తులకు పుర, నగరపాలక సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా చర్చించారు. ఎమ్మెల్యేల సూచనలు, అభిప్రాయాలు మంత్రులు తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశానంతరం మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు. 'పుష్కరాల కోసం ప్రధానంగా మున్సిపాల్టీల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్ ఏర్పాట్లపై సమావేశంలో చర్చించాం. పుష్కరాలు మొదలయ్యాక ఘాట్ల నిర్వహణ, షెల్టర్ల ఏర్పాటు, ఆహారం, తాగునీటి సౌకర్యం తదితర విషయాలపైనా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకున్నాం.పుష్కరాలు జరిగే నాలుగు మున్సిపాల్టీల్లో ప్రాథమిక వసతులు పెద్దఎత్తున చేపట్టాలని నిర్ణయించాం. సీఎంతో చర్చించాక నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం' అని వివరించారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధి

పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుంది. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహద పడుతుంది. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నా" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మరో మూడేళ్లు విద్యార్థులకు రాగిజావ

ట్రస్టు అడ్మిన్ కోఆర్డినేటర్ ఎస్.జి.చలం, శ్రీసత్యసాయి సేవా సంస్థ ఏపీ విభాగం అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అదనపు డైరెక్టర్ గంగా భవాని పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్పులతో ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన విశాఖ, రాయగడ డివిజన్ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రగతికి ఈ జోన్ ఏర్పాటు ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

## 47 మందికి ఉచిత హ్యాండ్ ఎక్స్ రే పరీక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 5)

మండలంలోని రాజుపాలెం, బాప్టిస్ట్ పాలెంలో మార్కాపురం జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 147 మందికి ఉచిత హ్యాండ్ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించడం జరిగింది. పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ 14 సంవత్సరాలు పైబడిన వారు, మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, పొగాకు వేసుకునేవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ హ్యాండ్ ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 14 సంవత్సరాలు పైబడిన 147 మందికి ఇ‌తీఖ్ఎ పరీక్షలు నిర్వహించి వారిలో ఐదుగురిని అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి శరత్‌చంద్ర, సూపర్ వైజర్ కె మెరీనా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, టీబీ యూనిట్ సిబ్బంది నాగరాజ కుమారి, మణికంఠ, ఎంఎల్‌హెచ్‌పి చౌడేశ్వరి, ఏఎన్‌ఎం మాధవి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ కామాక్షమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

### కుటుంబ సమేతంగా కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న మెంటా కృష్ణ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 5)

బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన మెంటా కృష్ణ కుటుంబ సమేతంగా మంగళవారం కామాక్షి అమ్మవారి సేవలో తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం నెల్లూరు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం మెంటా కృష్ణ మాట్లాడుతూ

కాంచి కామాక్షమ్మ కేవలం కోరికలు తీర్చే తల్లి మాత్రమే కాదు, భక్తుల హృదయాల్లో శాంతిని నింపే కరుణామయి. భగవంతుడిని దర్శించుకోవడం అంటే కేవలం విగ్రహాన్ని చూడటం కాదు, మన లోపల ఉన్న పరమాత్మను గుర్తించడం అని వారు పేర్కొన్నారు.

౧ నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమించడానికి అమ్మవారి స్మరణ ఒక గొప్ప ఆయుధమని, ధర్మబద్ధమైన జీవితం గడపడమే నిజమైన భక్తి అని వివరించారు.




**భక్తి అంటే నమ్మకం :**

సంపూర్ణమైన శరణాగతి ఉన్నప్పుడే దైవ చింతన ఫలిస్తుంది. తోటి వారికి సాయం చేయడం లోనే దైవత్వాన్ని చూడాలని, అది అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన సేవ అని తెలిపారు.

**ఏకాగ్రత :**

పూజలు, పునస్కారాలు చేసేటప్పుడు బాహ్య ప్రపంచాన్ని మరిచి, మనసును అమ్మవారి పాదాల చెంత ఉంచడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. "లోక సమస్తా సుఖినోభవంతు" అనే నినాదంతో అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. లోకకళ్యాణం కోసం, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెంటా భవాని, వెంకట సుబ్బయ్య శ్రీమతి వెంకట సుబ్బమ్మ, సోమిశెట్టి రఘురామ చంద్ర, సతీమణి లక్ష్మీ, వారి కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల


షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
06.05.26 బుధవారం


# సమ్మర్ స్పోర్ట్స్, గేమ్స్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



## సమ్మర్ స్పోర్ట్స్, గేమ్స్ క్యాంప్ చిన్నారులకు ఎంతో ఉపయోగకరం
## చిన్నారులు క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి
## తల్లిదండ్రులు వారి పిల్లల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికితీసి ప్రోత్సహించాలి









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ -2026 ను మంగళవారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రారంభించారు. ఈ క్యాంపులో భాగంగా నిర్వహిస్తున్న పరుగుపందెం, ఫుట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్ వంటి క్రీడలను జిల్లా ఎస్పీ బెలూన్లు గాలిలోకి ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం, జిల్లా ఎస్పీ స్వయంగా చిన్నారులతో కాసేపు క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం, క్రీడల ఆసక్తితో పాటుగా వివిధ క్రీడల పట్ల నైపుణ్యత పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని, ఈ క్యాంపు నెల రోజులు పాటు జరుగుతుందని, ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనేందుకు పోలీస్ పిల్లలు మరియు ఇతర విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో పిల్లలు వివిధ రకాల ఆటలు , క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, అవి శారీరక మరియు మానసిక అభివృద్ధికి చాలా ముఖ్యమైనవి అని, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, వివిధ పరిస్థితులను ఎదుర్కోవడంలో అవసరమైన మెలకువలు,కొత్త పరిచయాలు మరియు ఓటమిని స్వీకరించే గుణం వంటి ఎన్నో విలువైన విషయాలను క్రీడల ద్వారా నేర్చుకోవచ్చునని,కొత్త స్నేహితులను పొందవచ్చున్నారు. ఒక నెలపాటు జరిగే ఈ క్యాంప్ పిల్లలలో స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వారి జీవితంలో చిరస్మరణీయ అనుభవంగా నిలుస్తుందని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారిని ఆ దిశలో ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటా రన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో అవసరమని, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం చేకూరుతుందన్నారు. (తరువాయి 4లో...)

# వెలిగొండ పనుల ఆలస్యం పై మంత్రి నిమ్మల సీరియస్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 5)

వెలిగొండ పనుల ఆలస్యం పై మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు అధికారుల పై సీరియస్ అయ్యారు. మంగళవారం దోర్నాలలోని వెలిగొండ ప్రాజెక్టును మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పనులను పరిశీలించి, 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి, పనుల నెమ్మది పై అధికారులను హెచ్చరించారు. టన్నెల్ 2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. 2026 సీజన్ మొదలయ్యే లోగా ప్రాజెక్టు పూర్తి లక్ష్యంగా పని వేగవంతం చేయాలని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. టన్నెల్‌లో పనిచేస్తున్న ఐదు గ్యాంట్రీలకు, కార్మికులకు, మిషనరీలకు మధ్య సమన్వయం పెంచి పనుల లక్ష్యానికి పూర్తి చేయాలని టన్నెల్ లోనే ఉన్న మంత్రి నిమ్మల కోరారు. 19 కి. మీ పొడవైన టన్నెల్స్ నందు క్లిష్టమైన, ప్రమాదకరమైన పరిస్థితిలో పనులు చేస్తున్న కార్మికులకు, అధికారులకు మంత్రిగా, 4



# పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీలో పొరపాట్లకు తావివ్వవద్దు

## సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 5)



పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా పంపిణీ జరిగేలా చూడాలని సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయం నుండి రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవిన్యూ క్లినిక్‌ల నిర్వహణ, తదితర అంశాల పై ఆమె రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి సంబంధించి మే నెలలో నిర్దేశించిన మేర పంపిణీ చేయాలని, జూన్, నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాల పై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకోవాలన్నారు. (తరువాయి 4లో...)

# ఒంగోలు నగర అభివృద్ధి, సుందరీకరణ పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 5)

ఒంగోలు నగర అభివృద్ధి, సుందరీకరణ పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పి రాజాబాబు స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు పురపాలక సంఘం ఏర్పడి 150 ఏళ్లు పూర్తి కాబోతున్న దృష్ట్యా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల పురగతిపై సందర్భంగా ఆయన ఆరా తీశారు. కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఆయా కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా వారికి మరింత అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ప్రజల ప్రవర్తనలో మరింత సానుకూల మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. నగరంలో అవసరమైన కొత్త టాయిలెట్లు నిర్మించడంతో పాటు మరమ్మతులు అవసరమైన వాటికి తక్షణమే చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. చిరు వ్యాపారాల కోసం ప్రత్యేక వెండింగ్, పార్కింగ్ ప్రాంతాలను త్వరగా అందుబాటులోకి 4

# జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 5)

జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అల్లు సత్యానంద్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అద్దంకి పరిధిలో దేవాలయాల జీర్ణోద్ధరణకు నిధుల మంజూరు

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 5)



అద్దంకి నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల జీర్ణోద్ధరణకు కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిన్న, పెద్ద దేవాలయాల న్నింటికీ సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు కేటాయింపు జరిగినట్లు మంత్రి వెల్లడించారు. దూప దీప నైవేద్య పథకం కింద నియోజకవర్గంలోని దేవాలయాలకు నెలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రూ.7 వేలు అర్చకుల వేతనాలకు, రూ.3 వేలు పూజా సామగ్రికి వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. కింద పేర్కొన్న ఆలయాలకు (తరువాయి 4లో...)

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



## నూతన ఎస్ఐ విశ్వనాథరెడ్డిని కలిసిన శాసనాల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 5)
మార్కాపురం పట్టణ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విశ్వనాథరెడ్డిని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ కె జి నరసింహం లు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు.

## వీరేపల్లి విద్యార్థినికి ఎమ్మెల్యే ఇంటూరి సన్మానం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 5)
పదో తరగతి ఫలితాలలో 590/1000 మార్కులు సాధించిన వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో ఉలవపాడుకు చెందిన తాటితోటి సాయి లక్ష్మీ జస్వంతి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని వీరేపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులతో కలవటం జరిగిది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తాటితోటి సాయి లక్ష్మీ జస్వంతిని శాలువాతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో బాగా చదివి మంచి కీర్తి గడించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్లపూడి ఆదినారాయణ రాజు, మోదుగుల గురవయ్య, వీరెపల్లి ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ తాటితోటి ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం కార్యక్రమంలో పి డి నాగమణి



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 5)
మేదరమెట్లలోని అంగన్వాడి కేంద్రం7 నందు మంగళవారం కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి నాగమణి పాల్గొన్నారు. తొలుత ఆమె కిశోర బాలికలతో కలిసి ర్యాలీ చేపట్టారు.కిశోర వికాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పిడి నాగమణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం జూన్ 7వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. బాలికలు ముఖ్యంగా సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమ్మర్ శిక్షణలో సైబర్ భద్రత, ఆత్మవిశ్వాసం, ఆరోగ్య సమస్యలు, బాల్యవివాహాలు, యోగ, ఆటలు, ఫోక్సో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. సిడిపిఓ ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ సెక్టర్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కిశోర వికాసం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# సమ్మర్ స్పోర్ట్స్, గేమ్స్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

సమ్మర్ క్యాంపులో ఫుట్ బాల్, టగ్ అఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్, కరాటీ మరియు ఇతర క్రీడలు అందుబాటులో ఉన్నాయి. ఈ క్యాంపు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర పోలీస్ చిల్డ్రన్స్ కమిటీ ప్రెసిడెంట్, వివిధ రంగాలలోని క్రీడాకారులు పిల్లలకు కోచింగ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్ఐలు ప్రసాద్, సురేష్, తిరుపతి స్వామి, బాషా, క్రీడాకారులు, పిల్లలు పాల్గొన్నారు.













## వెలిగొండ పనుల ఆలస్యం పై మంత్రి నిమ్మల సీరియస్



రాత్రి సైతం ఉండి స్ఫూర్తిని నింపారు. టన్నెల్2లో 12వ కి.మీ దగ్గర చిక్కుకుపోయిన టిబిఎం మిషన్ తొలగించడానికి హైకోర్టు అనుమతిచ్చిందన్నారు. టన్నెల్స్ నుండి 54 టిఎంసిల నీరు తరలించాలంటే టిబిఎం మెషిన్ తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. టిబిఎం మెషిన్‌ను తొలగించడానికి వెంటనే పనులు మొదలుపెట్టాలని మంత్రి నిమ్మల అధికారులను ఆదేశించారు. త్వరలోనే నిర్వాసితుల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ బిల్లులు జమ చెయ్యడం ప్రారంభిస్తామన్నారు. వెలిగొండ పూర్తైందని వెనుకబడిన ప్రకాశం జిల్లా రైతాంగాన్ని నిలువునా దగా, మోసం చేసిన దుర్మార్గుడు జగన్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తుంటే, జగన్ రప్పా, రప్పా గొడ్డళ్ళతో నరుకుతూ, రక్తం పారిస్తున్నాడన్నారు. ఈ పర్యటనలో మంత్రి నిమ్మల వెంట యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ప్రాజెక్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీలో పొరపాట్లకు తావివ్వవద్దు

22ఏ భూ సమస్యల పరిష్కారంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించి ఉన్న మార్గదర్శకాలను, కాలానుగుణంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్‌లలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొని జిల్లాలో మే నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈకేవైసి పూర్తి చేసి రైతులకు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్‌లలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ధరఖాస్తుదారులతో వారి సమస్యలను రెవిన్యూ అధికారులు స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిసిఎల్ఎ ముఖ్య కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అద్దంకి పరిధిలో దేవాలయాల జీర్ణోద్ధరణకు నిధుల మంజూరు

దూప దీప నైవేద్యం కింద నిధులు మంజూరు అయినట్లు మంత్రి వివరించారు. కోదండ రామస్వామి దేవస్థానం, కొంగపాడు, అద్దంకి, శ్రీ పోలేరమ్మతల్లి దేవస్థానం, ఆరికట్లవారిపాలెం, జే.పంగులూరు, శ్రీ రామాలయం (హరిజనవాడ), ఉప్పలపాడు, అద్దంకి కామన్ గుడ్ ఫండ్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సుమారుగా రూ.3.77 కోట్లతో నిధులు మంజూరు చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ధర్మవరం శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయానికి రూ.1.23 కోట్లు, కొణిదెన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి రూ.1 కోటి, పి గుడిపాడు శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి రూ.66.67 లక్షలు, బైటమంజులూరు శ్రీ పార్వతి సమేత మంజునాథ స్వామి దేవాలయానికి రూ.86.67 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులతో దేవాలయాల పునర్నిర్మాణం, మరమ్మతులు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కూడా దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నిధుల మంజూరులో సహకరించినందుకు అద్దంకి ప్రజల తరపున మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఒంగోలు నగర అభివృద్ధి, సుందరీకరణ పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలి

తీసుకురావాలని చెప్పారు. ఈ 150 ఏళ్ల ఉత్సవాలను ప్రతిబింబించేలా గాంధీ పార్కులో ప్రతివారం వివిధ ఇతివృత్తాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలన్నారు. నగరంలో సందడి నెలకొనేలా వివిధ ప్రాంతాలలో పెద్దపెద్ద బెలూన్లు ఎగురవేయాలని చెప్పారు. ఈ వేడుకలను తెలియజేసేలా ప్రత్యేక లోగోను కూడా రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# మీరంతా మట్టిలో మాణిక్యాలు
# పేద కుటుంబాల నుంచి వచ్చి
# టెన్త్‌లో టాప్ మార్కులు తెచ్చుకున్నారు

## ఇంకా కష్టపడండి
## ప్రభుత్వం అండగా ఉంటుంది
## విద్యార్థులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)
డివిజన్ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, హెచ్‌ఎం లకు సన్మానం .ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో, కందుకూరు డివిజన్ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. తాటితోటి సాయిలక్ష్మి జస్వంతి (590), వీరేపల్లి మోడల్ స్కూల్, ఉలవపాడు మండలం కటారి శ్రీకన్య (587), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరేడు, ఉలవపాడు మండలం జి హేమశ్రీ (587), జి మేకపాడు మోడల్ స్కూల్, కందుకూరు మండలం, కే శివప్రసాద్ (585), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమ్మి, కొండాపురం మండలం, మేడసాని మోక్ష సాయిశ్రీ (585), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మారెడ్డిపల్లి - వరికుంటపాడు మండలం, బాలం వెంకటసాయి హరిత ఆర్తి (584), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగసముద్రం, కందుకూరు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల విద్యార్థులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కారణంగా, ఈ ఏడాది అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు గర్వించదగ్గ స్థాయిలో ఫలితాలను సాధించారని అన్నారు. లోకేష్ గారు ప్రత్యేక దృష్టితో పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించడం కూడా ఒక కారణమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలు, బ్యాగులు ఇవ్వడం, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. సింగపూర్‌లో విద్యావిధానం పరిశీలనకు పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం పంపించడం, అసెంబ్లీలో విధివిధానాలపై అవగాహన పెంచేందుకు విద్యార్థులతో మాకు అసెంబ్లీ నిర్వహించడం లాంటి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని నాగేశ్వరరావు చెప్పారు.





పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చి, టాప్ ఫలితాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఇంకా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను లోకేష్ తీర్చిదిద్దుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ నరసింహారావు, ఎంపీడీవో రత్నజ్యోతి, కందుకూరు ఎంఈఓలు శర్మ, సుబ్బారెడ్డి, డివిజన్ పరిధిలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌమార బాల బాలికలు సాధికారతవైపు పయనం
## పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వీరబాబు





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 5)
మండల కేంద్రమైన మరిపూడి ఆరోగ్య కేంద్రం పిహెచ్‌సిలో మంగళవారం జరిగిన కిశోరి వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వైద్యాధికారి డాక్టర్ వీరబాబు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కిసోరి వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమంలో బాలికల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. బాలికల్లో శారీరకంగా వచ్చే మార్పులు, రుతు పరిశుభ్రత, లైంగిక , పునరుత్పత్తి ఆరోగ్యం గురించి వివరించారు. విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి గ్రామాల్లో పిల్లలకు అవగాహన కల్పించాలని ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నాగేశ్వరరావు, ఎల్‌హెచ్‌వి రమాదేవి, అంగన్వాడి కార్యకర్త కెపి హైమావతి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మీర్జా పేట గ్రామంలో ఘనంగా రథోత్సవం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 5)
మండలంలోని మీర్జాపేట గ్రామంలో ఈ నెల 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు శ్రీ పట్టాభి సీతారామస్వామి వారి శతాబ్ది కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం సాయంత్రం గ్రామంలోని పురవీధులలో రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళామణులు కాయ, కర్పూరాలతో స్వాముల వారికి సమర్పించుకుని వారి వారి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నాటి నుండి 5వ తేదీ వరకు నిరంతరం ఉచిత భోజనం వసతి కార్యక్రమాలను గ్రామ పెద్దలందరూ సమైక్యంగా అన్ని కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంచి కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ రథోత్సవం పురవీధులలో ప్రశాంతంగా కొనసాగి తిరిగి గమ్యస్థానమైన దేవస్థానానికి చేరుకోవడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా గ్రామన్ని చేరుకొని దేవుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలందరూ పాల్గొన్నారు. ఈ ఆలయ కార్యక్రమాలన్ని గ్రామ పురోహితులైన సీతారామ శర్మ పర్యవేక్షణలో సుభిక్షంగా నిర్వహించారు.

# ఆర్యవైశ్యుల సమస్యలపై మంత్రి టీజీ భరత్‌కు వినతి



(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 5)
రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆహ్వానం మేరకు ఆర్యవైశ్యుల ప్రముఖ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల సమస్యలతో పాటు బాపట్ల జిల్లా ఆర్యవైశ్యుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు సమగ్రంగా తమ సమస్యలను వివరించగా, మంత్రి టీజీ భరత్ సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# కొప్పోలులో చాకిరేవు కుంట మట్టి అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి
## సిపిఎం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)
ఒంగోలు నగరం 10వ డివిజన్ పరిధిలోని కొప్పోలులో చాకిరేవు కుంటలో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. గత 20 రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుంటలో మట్టిని తవ్వి తమ వెంచర్లకు తరలిస్తూ మెరకలు వేస్తున్నారని పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సహజ వనరులైన చెరువులు, కుంటలను రక్షించాలని కోరారు. మంగళవారం పార్టీ సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావుతో పాటు స్థానిక నాయకులు ఆంజనేయులు, కోటయ్య, రాఘవరావు, వెంకట్రావు, జి శ్రీనివాసులుతో కుడిన బృందం చాకిరేవు ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనింగ్ శాఖ అనుమతి లేకుండా కుంటలో భారీ స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రకృతి సిద్ధంగా ఉన్న వాగులు, చెరువులు, కుంటలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కుంటను 20 అడుగుల లోతు వరకు తవ్వడం వల్ల భూగర్భ జలాలు ఉప్పునీటిగా మారే ప్రమాదం ఉందని, దీని వల్ల స్థానిక ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఎక్స్కవేటర్లతో తవ్వకాలు చేపట్టి సుమారు 100 ట్రాక్టర్ల ద్వారా మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్నారని తెలిపారు. ట్రాక్టర్ల రాకపోకలు చీమలదండును తలపించేలా కొనసాగుతున్నాయని, మట్టిని టిప్పుల లెక్కన విక్రయిస్తున్నారని ఆరోపించారు . తవ్వకాల ద్వారా వచ్చిన డబ్బును చెరువు అభివృద్ధికి వినియోగిస్తామని కొందరు చెబుతున్నా, వాస్తవానికి ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసమే ఈ తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరమని, వెంటనే విచారణ జరిపి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. చాకిరేవు కుంటను పరిరక్షించి గ్రామ అభివృద్ధికి వినియోగించడంతో పాటు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం కోరింది. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మే 5)**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, జిల్లా రైతుసంఘం నాయకులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్ విజయభాస్కర్ కు రైతుసంఘ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రామయ్య, శ్రీనివాస్ మాట్లాడుతూ క్వింటా మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం రూ2,400 లకు కొనుగోలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో రబీ సీజన్లో సుమారు 13 జిల్లాలో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారాని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూ.2,400లు మద్దతు ధర ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్గా మారి క్వింటా మొక్కజొన్నను రూ.1,700లోపు కొనుగోలు చేస్తున్నారు అన్నారు. దీనివల్ల రైతులకు క్వింటాకు రూ.700 చొప్పున ఎకరానికి రూ.21 వేల నష్టం వస్తున్నదనీ అన్నారు.మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే గణనీయమైన సంఖ్యలో ఉన్నారనీ వారు అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిపోయాయి కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిపోయాయి మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదు అన్నారు.ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కజొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. కానీ ఇంతవరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు. వ్యత్యాసం ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే ఈ క్రింద చర్యలు చేపట్టి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరుచున్నాము.రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూ.2,400లకు మార్క్ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే మార్కెట్లో అమ్మకొని నష్టపోయిన రైతాంగానికి ధరల వ్యత్యాస పథకాన్ని అమలు చేయాలి.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం మొక్కజొన్నను వ్యాపారస్తులు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.అనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ విజయభాస్కర్కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, రైతు సంఘం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

బాణాల రామయ్య, శ్రీనివాస్



# పామూరులో జర్నలిస్టుల ర్యాలీ
# రిపోర్టర్ జగన్మోహన్‌రెడ్డి హత్యకు తీవ్ర నిరసన



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మే 5)**

చిత్తూరు జిల్లా వీకోటలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్‌రెడ్డి హత్యను ఖండిస్తూ మార్కాపురం జిల్లా పామూరులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వామపక్ష పార్టీలు, జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి. జర్నలిస్టు హత్య దేశవ్యాప్తంగా మీడియా వర్గాలను కలిచివేసిందని, నిజం కోసం పనిచేసే పాత్రికేయుడిని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సిపిఎం జిల్లా నాయకుడు సయ్యద్ అనీఫ్ అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మీడియా ప్రతినిధులు పామూరు సీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సీఐకి నిరసన పత్రం సమర్పించారు. దోషులు ఎవరైనా సరే వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే స్పందించాలని జర్నలిస్ట్ లు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాగిపాటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఖాజా మొహిద్దిన్, గౌరవాధ్యక్షులు ఇర్రి హజరత్తు రెడ్డి, కన్వీనర్ నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కరీమ్, అబ్దుల్ ఖాదర్, రఘురామ్, ఉప్పుగండ్ల రమేష్, జమకాల నరేష్, రాజేష్, రఫి, సాయి, లక్ష్మీనారాయణ, , రహిమాన్, ఏడుకొండలు, రషీద్, వెంకట్రావు వామపక్ష నాయకులు మాజీ జిల్లా నాయకులు సయ్యద్ అనీఫ్, మాల్యాద్రి, వజ్రాల సుబ్బారావు, మస్తాన్ రావు, గౌస్ భాషా పాల్గొన్నారు.




# సెపక్ టాక్రా వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన అసోసియేషన్ చైర్మన్ గొల్లపూడి బాబురావు

ప్రకాశం జిల్లా సెపక్ టాక్రా వేసవి శిక్షణ శిబిరం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)**

ప్రకాశం జిల్లాలో నిర్వహిస్తున్న సెపక్ టాక్రా వేసవి శిక్షణ శిబిరాన్ని అసోసియేషన్ చైర్మన్ గొల్లపూడి బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఉత్సాహాన్ని అభినందించిన ఆయన, వారికి ప్రోత్సాహంగా సుమారు రూ.10,000 విలువైన సెపక్ టాక్రా బాల్స్‌ను అందజేశారు. అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచేలా కష్టపడి సాధన చేయాలని సూచించారు. క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకునే దిశగా కృషి చేస్తే, అసోసియేషన్ తరపున అవసరమైన ఆర్థిక సహాయం, ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు బి శ్రీనివాసులు ఫుట్‌బాల్ కోచ్ పాల్ కుమార్, బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, కృష్ణవేణి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సెపక్ టాక్రా శిక్షకులు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. శిబిరం డాక్టర్ పి ఆనంద్ మినీ స్టేడియంలో నిర్వహించబడుతూ క్రీడాకారులకు నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు.

## ఉలవపాడు, రామకృష్ణాపురంలో కిషోర్ వికాస కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 5)**

మండలంలోని ఉలవపాడు 4, రామకృష్ణాపురం అంగన్వాడి సెంటర్స్ నందు సిడిపిఓ మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్‌లు రమాదేవి, ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో కిషోరి వికాసం చేయడం జరిగింది. ఈ కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా మే 5వ తేదీన జీవన నైపుణ్యాలు - స్వీయ అవగాహన గురించి 11 -18 సంవత్సరాల బాల, బాలికలు, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లులను తండ్రులను పిలిచి బాల, బాలికలకు ఎక్కువ అవగాహన కల్పించాలని ఈ మీటింగ్ ఉద్దేశం కాబట్టి తల్లిదండ్రులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు, బాలురు, బాలికలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో నీతి కథలు, జాతీయ నాయకుల కథల వ్యాసరచన పోటీలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 5)**

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా మంగళవారం విద్యార్థులతో నీతి కథలు మరియు జాతీయ నాయకుల గురించి స్టోరీ రాయించారు. మంగళవారం గ్రంథాలయాన్ని కేవలం చూడటానికి వచ్చిన ఉలవపాడు గ్రామ నివాసి సాఫ్ట్ వేర్ ఉద్యోగి పొత్తూరి సాయిరామ్ పిల్లలు క్రమశిక్షణగా సమ్మర్ క్యాంప్ ను ఉపయోగించుకోవడం చూసి వెంటనే స్పందించి హాజరైన విద్యార్థుల అందరికీ డ్రింక్స్, స్నాక్స్ అందించి పిల్లల ప్రేమకు పాత్రులయ్యారు. అతనికి గ్రంథపాలకుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి మొత్తం 22 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయపాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

# మీర్జాపేటలో వైభవోపేతంగా బండలాగుడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 5)**
మండలంలోని మీర్జాపేట గ్రామంలో శ్రీ పట్టాభి సీతా రామ స్వామి శతాబ్ది కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు బలప్రదర్శన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన మేలు రకం ఒంగోలు గిత్తలు ఈ పోటీలో తమ బలాన్ని ప్రదర్శించాయి. పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతి రూ.80 వేలు దాత స్వర్గీయ దేవిరెడ్డి వెంకటరెడ్డి కుమారులు, రెండవ బహుమతి రూ.60 వేలు దాత పోనిగేటి లక్ష్మిరెడ్డి కుమారులు, మూడవ బహుమతి రూ.40 వేలు దేవస్థానం, నాలుగవ బహుమతి రూ.30 వేలు దాత స్వర్గీయ కుందురు వెంకటరెడ్డి కుమారులు, ఐదవ బహుమతి రూ.20 వేలు దాగోమా సోదరులు గెలుపొందిన ఎడ్ల యజమానులకు అందజేయడం జరిగింది. విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నప్రసాదం ఘనంగా ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పార్టీలకతీతంగా అందరు పెద్దలు కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కూచిపూడి రోశప్పనాయుడు, తిప్పిరెడ్డి మల్లారెడ్డి, గుర్రంశాల నరసింహారావు, దేవిరెడ్డి వెలుగొండరెడ్డి, నాగ తిరుపతయ్య, ఆర్ గురువయ్య, గోలమర శ్రీనివాసరెడ్డి, కుందూరు బ్రదర్స్, పొలిగేటి బ్రదర్స్, దేవిరెడ్డి, టిడిపి, వైసీపీ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు వివిధ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 5)**
సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 76మంది లబ్ధిదారులకు, 54లక్షలు 72 వేలు చెక్కులను మంగళవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ కి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో యోగ శిక్షణ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 5)**
చిన్నగంజాం శాఖా గ్రంధాలయం నందు వేసవివిజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం గ్రంథపాలకుడు అలహరి లక్ష్మీ మోహన నరసింహాచార్యులు ఆద్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ వై రామాంజనేయులు, పి శ్రీనివాసరావులు విద్యార్థులకు కంప్యూటర్స్, యోగ స్టోరీ టెల్లింగ్, రీడింగ్, యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వై రామాంజనేయులు 32 మంది విద్యార్థులకు యోగాలో వీరభద్రాసనం అనే అంశం పై ప్రత్యేకమైన యోగాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు మోహన్, లక్ష్మీ నరసింహచార్యులు, వై రామాంజనేయులు, పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకే 'శక్తి' టీమ్ ప్రాధాన్యత




**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మే 5)**
మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని డీఎస్పీ ఎండి మోయిన్ తెలిపారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల సబ్‌డివిజన్ 'శక్తి' బృందం ఆధ్వర్యంలో వెంకటేశ్వర కల్యాణమండపంలో ఆశా వర్కర్లు, మహిళా సంఘాలు, బాల్య వివాహాల నివారణ కమిటీలకు చెందిన సుమారు 300 మంది మహిళలకు ఉమెన్ సేఫ్టీ, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మోయిన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 'శక్తి యాప్' ప్రతి మహిళ మొబైల్‌లో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా తక్షణ పోలీస్ సహాయం పొందవచ్చని వివరించారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల వంటి సామాజిక అరిష్టాలను అరికట్టడంలో విద్యార్థులు, మహిళలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచితుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు.అలాగే చిన్నారులపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో)పై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సీఐ సుధాకర్, వేటపాలెం ఎస్ఐ జనార్దన్, శక్తి టీమ్ ఎస్ఐ హరిబాబు, పోలీసు సిబ్బంది సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ పునరుద్ధరణ పనులను ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 5)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం, ఉప్పలపాడు గ్రామంలోని యానాదుల కాలనీ లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెంటనే స్పందించారు. మంగళవారం కాలనీలో పర్యటించిన ఆయన, విరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 15న ప్రకాశం బ్యారేజ్ నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటికి పాదయాత్ర

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)**
సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ పిలుపు మేరకు మే 15వ తేదీ ప్రకాశం బ్యారేజ్ నుండివిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటికి కుటుంబ సభ్యులతో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి తెలియజేశారు. పాదయాత్ర సంబంధించి ప్రకాశం జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారికి పాదయాత్ర గురించి వివరించి ఆఫీసులో నోటీసు ఇవ్వడం జరిగింది. తదనంతరం పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన సమగ్ర శిక్ష ఉద్యోగుల బతుకులు మాత్రం మారడం లేదు. విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కీలకమైనటువంటి పాత్ర పోషిస్తున్నారుకాబట్టిసమగ్ర శిక్ష ఉద్యోగులం దరినీ రెగ్యులర్ చేయాలి. సమాన పనికి సమాన వేతనం, హెచ్ఆర్ పాలసీ, హెల్త్ కార్డ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, చైల్డ్ కేర్ లీవులు, మెడికల్ లీవులు, ఈపీఎఫ్ ఈఎస్ఐ, పదవి విరమణ 62 సంవత్సరాలు, డీఎస్సీలో వెయిటేజ్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ లోకి మార్చాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల, వారి కుటుంబాలతో కలిసి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది. మా సమస్యలను ప్రభుత్వం ఇప్పటికైనా పిలిచి పరిష్కరించని పక్షంలో ఈ పాదయాత్ర ఉద్యమ రూపందాలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ అధ్యక్షులు హరిబాబు అలాగే జేఏసీ నాయకులు వినయ్, సంపత్, బాలకృష్ణ, జ్యోతి, సుధ, హరిత, రవికుమార్, మధుసూదనరావు, శ్రీనివాసరావు, రోజర్ బిన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# మాత, శిశు మరణాలకు అడ్డుకట్ట వేయాలి



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మే 5)

బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, మాతృ మరణాలు మరియు శిశు మరణాలను తగ్గించేందుకు ఆశా కార్యకర్తలు కమ్యూనిటీ స్థాయిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే కౌమార బాలికల ఆరోగ్యం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో కీటక జనిత, సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులపై సర్వే నిర్వహించి, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే గుర్తించి, అవసరమైన వారికి ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భాశయ, రొమ్ము, నోటి క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం డాక్టర్ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వారిని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య కౌమార బాలికల పోషకాహారం, శారీరక మార్పులు, బాల్య వివాహాల నివారణ, లింగ సమానత్వంపై అవగాహన కల్పించాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ లెప్రసీ కేసులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని చెప్పారు. హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు కీటక జనిత వ్యాధుల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఘన సన్మానం







(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మే 5)

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చిన సందర్భంగా వారిని స్థానికంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు విద్యా ప్రమాణాలు పెరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధిస్తున్నాయని, విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ఉన్నత విద్యలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో అవినీతిని సహించేది లేదు

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 5)





గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం ఉద్దేశించిన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు హెచ్చరించారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు అందాయి. దీని పై స్పందించిన ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు అధికారులు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను, సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ముఖ్యంగా పేదల పొట్ట కొట్టే విధంగా ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనుల నిర్వహణపై తరచూ ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని, ఉపాధిలో అవినీతి పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది తమ పనితీరు మార్చుకోవాలని, ఒకవేళ అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే అక్రమంగా కాజేసిన సొమ్మును పైసాతో సహా వసూలు చేయడంతో పాటు బాధ్యులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పేదల ఆర్థికాభివృద్ధి కోసం, వారికి కనీస జీవనోపాధి కల్పించడం కోసం భారీగా నిధులు విడుదల చేస్తున్నాయని, అటువంటి ఉన్నతమైన ఆశయానికి గండి కొట్టేలా వ్యవహరించే అధికారులను వదిలిపెట్టబోమన్నారు. ప్రతి గ్రామంలోనూ అర్హులైన కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని, చేసిన పనికి తగిన వేతనం సకాలంలో అందేలా చూడటం అధికారుల బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ప్రజాదర్బార్‌లో మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలు, పెన్షన్లు, విద్యుత్, ఇతర సమస్యలపై అనేక ఫిర్యాదులు అందగా, ఆయన స్వయంగా ప్రజలతో మాట్లాడి వినతి పత్రాలను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల చెంతకు పాలనను తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అధికారుల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేసినప్పుడే గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సహించబోమని జీవీ ఆంజనేయులు తేల్చి చెప్పారు. ప్రజల అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, డిఎల్డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గంగినేని బాబు, కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.




# 6న అద్దంకిలో శాస్త్రికి పుట్టంరాజు విశిష్ట సాహిత్య పురస్కారం ప్రధానం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

ఒంగోలుకు చెందిన ప్రముఖ సాహిత్యవేత్త బహు గ్రంథకర్త అక్షర సాహితీ సమితి అధ్యక్షులు టిటిడి ధర్మాచార్య ఎంవిఎస్ శాస్త్రిని . ఈ నెల 6వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు అద్దంకిలోని పుట్టంరాజు కళా క్షేత్రంలో ఏర్పాటయ్యే కార్యక్రమంలో పుట్టంరాజు బుల్లెయ్య రామ లక్ష్మమ్మల విశిష్ట సాహిత్య పురస్కారంతో ఘనంగా సత్కరించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి వెల్లడించారు. శతావధాని నారాయణం బాల సుబ్రహ్మణం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఎంవిఎస్ శాస్త్రి రచించిన పుస్తకాల పై పోలూరు శివ రామ ప్రసాద్, వారణాసి రఘురామశర్మ, గాడేపల్లి దివాకర దత్తు, డివిఎం సత్యనారాయణ, ఆర్‌వి రాఘవరావు, తదితరులు సమీక్ష నిర్వహిస్తారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com